

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 8 జూన్ 2025 : పేజీలు 9


# ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో

## ఇష్టారాజ్యంగా ఆహార పదార్థాల తయారీ

- ప్రపంచ ఆరోగ్య భద్రత దినోత్సవం రోజు ఆసుపత్రి పాలైన జయంతి
- ఆకర్షణ కోసం రసాయనిక రంగుల వినియోగం
- రుచికోసం టెస్టింగ్ సాల్ట్ వాడుతున్న వైనం
- రాత్రి మిగిలిపోయిన పదార్థాలు పగలు వడ్డింపు
- ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో రేట్లు ప్రియం... నాణ్యత శూన్యం..
- జంతువులు సైతం తినలేని కుళ్లిపోయిన మాంసంతో వంటకాలు
- కానరాని కనీస నిబంధనలు, నాణ్యతా ప్రమాణాలు
- అధికారులు సీజ్ చేస్తున్న పట్టించుకోని చాయ్ అమృత్
- చికెన్ నూడిల్స్‌తిని ఆస్పత్రి పాలైన జయంతి





చాయ్ అమృత్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో చికెన్ నూడుల్స్ తిని అనారోగ్యానికి గురైన జయంతి కాళ్లు, చేతులు




అక్బర్ ఫ్రెష్ చికెన్, ఎక్స్ మార్కెటింగ్ హెూల్సేల్ రిటైల్ షాప్‌ను సీజ్ చేసిన కమిషనర్ బట్టు నాగిరెడ్డి (ఫైల్ ఫోటో)

**ఆహారం మనషికి జీవనాధారం... సరైన ఆహారం లేకపోతే జీవించడం కష్టతరం.. ఓ రకంగా చెప్పాలంటే ఆహారమే మనిషికి చక్కని ఔషధం.. అయితే ఈ విషయం గురించి ఎవరు పట్టించుకుంటున్నట్లు కనిపించడం లేదు. ప్రస్తుత దయనందిన జీవితంలో ప్రతీ ఒక్కరూ తినడం అంటే కడుపు నింపుకోవడం అనుకుంటున్నారు. కాసుల వేటలో పడి కనీస విషయాలు కూడా తెలుసుకోవడం లేదు. దీంతో రోజు రోజుకి ఆరోగ్య సమస్యలు ఎక్కువవుతున్నాయి. మరి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ఎటువంటి భోజనం తినాలి, ఏ ఏ సమయాలలో తినాలి అనే నియమాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతీ సంవత్సరం జూన్ 7వ తేదీన ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవంగా జరుపుకుంటున్న రోజే నాణ్యతలేని ఆహారం తిని మహిళ ఆసుపత్రి పాలైన సంఘటన మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో చోటుచేసుకుంది.**

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 7) :**
ప్రజారోగ్యంతో తినుబండారాల వ్యాపారులు చెలగాటమాడుతున్నారు. ముఖ్యంగా మేడ్చల్ పట్టణంలోని పలు ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులు తమ వంటల్లో కుళ్లిపోయిన మాంసం వాడుతూ ప్రజల ఆరోగ్యంతో లక్షల వ్యాపారం నిర్వహిస్తున్నారు. రోజుల తరబడి నిల్వ ఉన్న ఆహారాన్ని వేడివేడిగా వంట చేసి ప్రజలకు వడ్డించడంతో ఆ పదార్థాలు తిన్న ప్రజలు ఆస్పత్రుల పాలవుతున్నారు. కాసుల మత్తులో కునారిల్లుతున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల మిగతా 3లో

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదినం



కొత్తగూడ ఈద్గావద్ద చిన్నారుల ప్రార్థనలు

కందుకూరు, మేజర్‌న్యూస్(జూన్07): ముస్లింల పండుగల్లో రంజాన్ తర్వాత బక్రీద్('ఈద్-ఉల్-జుహా'), త్యాగానికి ప్రతీక బక్రీద్. మహ్మద్ ప్రవక్త ఆదేశానుసారం ముస్లింలు ఆచారాలు, సూచనలు పాటిస్తూ. దేవుడి ఆదేశానుసారం ఈ పండగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు.పేద వారికి దానమివ్వడం ఇస్లాంలో ఈ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. కందుకూరు మండలంలో శనివారం ముస్లీం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. మండలంలోని కందుకూరు, గూడూరు, దెబ్బడగూడ, మహ్మద్‌నగర్, నేదునూరు, బాచుపల్లి, పులిమామిడి, దాసర్లపల్లి, కొత్తగూడ, గూడూరు, లేమూర్, అగర్‌మియాగూడ, సరస్వతీగూడ గ్రామాలలో మసీద్‌ల వద్ద ప్రార్థనల అనంతరం సోదర సోదరి మణులకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

★★ నేదునూరులో ముస్లీం సోదరులు సామూహిక ప్రార్థనల అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కోర్డీనేటర్ ఎండి అప్జల్ బేగ్ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతూ... త్యాగం, భక్తి, మిగతా 2లో



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కేటీఆర్

**అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూన్-07) :**
పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని వీఆర్‌సీ కన్వెన్షన్‌లో శనివారం జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు రామ్‌బాబు యాదవ్ కుమారుడు సృజన్-దివ్య వివాహ వేడుకకు బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ ముఖ్య అతిదిగా హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ పార్టీ ఇంఛార్జీ క్యామ మల్లేష్, మాజీ చైర్ పర్సన్ ఈదమ్మల బలరాం, నాయకులు పూజారి చక్రవర్తి గౌడ్, చెరుకు కిరణ్ కుమార్ గౌడ్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పేద ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిపిఐ పార్టీ పనిచేస్తుంది

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్ర చారి
- కుత్బుల్లాపూర్‌లో ఘనంగా సిపిఐ శాఖ మహాసభ

అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూన్-07) : పేద ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీపీఐ పార్టీ పని చేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రచారి అన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుత్బుల్లాపూర్ సీపీఐ గ్రామ శాఖ మహాసభను శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అందోజు రవీంద్రచారితో పాటు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి హాజరై జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కోసం పుట్టిన సీపీఐ పార్టీ వంద వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. కూడు, గూడు, గుడ్డ కోసం అనేక పోరాటాలు చేసి పేదల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కేవలం ప్రజా పోరాటాలతోనే సాధ్యమని నిరూపించిన పార్టీ సీపీఐ అన్నారు. కార్మిక రాజ్య స్థాపన కోసం ఎందరో మహానాయకుల వీరోచిత పోరాటాలు త్యాగాల ఫలితంగా నేటికి కూడ వన్నె తగ్గకుండా నిలబడ్డ పార్టీ సీపీఐ అన్నారు. ఈ దేశంలో ఎన్నో పార్టీలు పుట్టి చరిత్రలో కనుమరుగు అయ్యాయని కానీ సీపీఐ పార్టీ మాత్రం ఈ దేశంలో దోపీడి, అన్యాయం, అవినీతి, పేదరిక నిర్మూలన రూపుమాపనంత వరకు ఉంటుందన్నారు. ఈ దేశంలో కమ్యూనిజాన్ని స్థాపించే వరకు సీపీఐ పోరాటం ఆగదన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు దేశంలోని వామపక్ష పార్టీలన్ని ఏకమై మతోన్మాథ పార్టీలను బొంద పెట్టాలన్నారు. మూసీ పరివాహక ప్రాంతమైన కుత్బుల్లాపూర్‌లో నీటి సమస్యతో పాటు దోమల బెడత తీవ్రంగా ఉందన్నారు. గ్రామంలో దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే గ్రామంలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేయాలని వారు కోరారు. లేని పక్షంలో మున్సిపాలిటీ కార్యాలయాన్ని ప్రజలతో ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శిగా పొన్నాల యాదగిరితో పాటు 14 మంది కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరిసింగ్ నాయక్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి దిగోజ్ వేణుగోపాల చారి తదితరులు పాల్గొన్నారు.



మహాసభలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్రచారి



ఎన్నికైన కుత్బుల్లాపూర్ నూతన కమిటీతో కలిసి అభివాదం చేస్తున్న సీపీఐ రాష్ట్ర నాయకులు

# కొత్తూర్ మండలంలో విజయవంతంగా బడిబాట కార్యక్రమం


బడిబాట అవగాహన ర్యాలిలో ఎంఇఓ, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు

కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూన్ 07): కొత్తూర్ మండలంలో మండల విద్యాధికారి అంగూర్ నాయక్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా కొత్తూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థుల పేర్లను పాఠశాలల్లో నమోదు చేయించేందుకు ఇంటింటి సర్వేలు నిర్వహించడంతో పాటు, చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలలకు పంపేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్నభోజన పథకం వంటి అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి అంగూర్ నాయక్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడమే బడిబాట కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గులలో ఎస్టీ గురుకులాన్ని ఏర్పాటుచేయాలి

ఆదివాసి కాంగ్రెస్ మండలాధ్యక్షులు జఠావత్ లాలునాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 07): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మొదలు ప్రస్తుత రంగారెడ్డి జిల్లా వరకు గిరిజనతాండలు, గిరిజన, బంజారాలు అధికంగా వున్న మాడ్గుల మండలంలో ఎస్టీ గురుకులాన్ని ఏర్పాటుచేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆదివాసీ కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు, లంబాడహక్కుల పోరాటసమితి జిల్లా కార్యవర్గసభ్యులు జఠావత్ లాలునాయక్ కోరారు. ఈ ప్రాంతంలో ఎస్టీ గురుకులం అందుబాటులో లేక మాడ్గుల మండలంలోని వివిధ తాండాలతో పాటు సమీప మండలాల గిరిజన , బంజారా విద్యార్థినీ, విద్యార్థులు విద్యాభ్యాసం కొరకు దూరప్రాంతాలకు వెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం లాలునాయక్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మాడ్గుల మండలానికి దేశ, రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మాడ్గుల అల్లుడు కావడంతో ఈ ప్రాంత అభివృద్ధిపై మండల ప్రజలంతా కొండంత ఆశ పెట్టుకున్నారని, మండల కేంద్రంలో గిరిజన గురుకులం ఏర్పాటుచేస్తే మాడ్గుల మండలంతో పాటు సమీప మండలాల గిరిజన బంజారాల పిల్లలకు ఎంతో మేలు చేకూరుతుందని లాలునాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. మాడ్గుల మండల కేంద్రంలో ఎస్టీ గురుకులం ఏర్పాటుచేసేలా ఆదివాసీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి సహకారంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నపించనున్నట్లు లాలునాయక్ తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదినం







**మొదటిపేజీ తరువాయి...** విశ్వాసాలకు ప్రతీక బక్రీద్ పర్వదినమన్నారు. ప్రవక్త త్యాగాన్ని స్మరించుకుంటూ.. త్యాగం, కరుణ, ఐక్యత అలవరుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు నిజామొద్దీన్, ఫాసియొద్దిన్, అజరుద్దీన్, పర్వేజ్, ఫైజొద్దిన్, మున్వర్, అప్సర్, ఖలీం బేగ్, అమీర్ బేగ్, ఇబ్రాహిం,కరీంబేగ్, సోహైల్, అఫ్రోస్, యాఫై, జిలాని, అవైస్, అమ్రూస్, కమాల్, జావీద్, జహంగీర్, గ్రామ ముస్లీం పెద్దలు, చిన్నారులు పాల్గొన్నారు.

★★ కొత్తగూడ ఈద్గావద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకున్న అనంతరం ఒకొరికొకరు బక్రీద్ శుభాకాంక్షులు తెలుపుకున్నారు. ఈసందర్భంగా ఇంటి వద్ద గొర్రెపొటే లు కుర్బానీ ఇచ్చారు. గొర్రెపొటేలును మూడు భాగాలుగా విభజించి పంచారు. కార్యక్రమంలో మహ్మద్ ఖదీర్, దస్తగిరి, ఖలీల్, షరీప్ ఖాన్, అజీజ్ ఖాన్, అజీజ్ పాషా, ఖయ్యూం, చోటు, జస్మీర్ జని,ముస్లీం పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

★★గూడూరులో ధైవభక్తికి, త్యాగనిరతికి, దానగుణానికి నిదర్శనం బక్రీద్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ ద్గావద్ద ప్రార్థనల అనంతంరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ముస్లీం మైనార్టీ అధ్యక్షులు ఎండి అలీ, ఎండి.షరీప్, అజ్జు, ఆరీఫ్, అత్తర్, భాషా, షకిల్ ముస్లీం పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్దలతో బక్రీద్ ప్రార్ధనలు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 7): భక్తి త్యాగానికి ప్రతీక అయిన బక్రిద్ పర్వదినం సదంర్భంగా శనివారం మహేశ్వరం మండలంలో అన్ని ఈద్గాల వద్ద ముస్లీం సోదరులు సమూహికంగా ప్రార్థనలు చేశారు. సర్వమానవళి ప్రేమ,సౌభ్రాతృత్వం ఐకృత కలిగి ఉండాలని వారంత అల్లాకు ప్రార్థనలు చేశారు. ప్రజలంత సుఖసంతోషాలతో ఉండాలని మత పెద్దలు తెలిపారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకోని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డిజిల్లా మాజీ వక్ఫ బోర్డు అధ్యక్షుడు ఎంఎ సమీర్, సిఐ వెంకటేశ్వర్లు,మత పెద్దలు , ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# శెనిగెలగుట్టతాండలో పిడుగుపాటుకు ఆవు మృతి

- బాధిత రైతును ప్రభుత్వపరంగా ఆదుకోవాలని మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, తాండనాయకుల వినతి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 07): మాడ్గుల మండలంలో శనివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి కలకొండ గ్రామపంచాయతి పరిధిలోని శెనిగెలగుట్టతాండ సమీపంలో పిడుగుపాటు సంభవించి ఇదే తాండకు చెందిన రాత్లావత్ లక్ష్మణ్‌నాయక్ ఆవు మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. తాండసమీపంలోని తన వ్యవసాయ పొలంలో పశువులను మేతకు వదలగా మధ్యాహ్నం 3-30గంటల సమయంలో కురిసిన భారీ ఈదురుగాలుల వర్షంలో పిడుగుపాటు సంభవించి మేతకు వదిలిన ఆవు అక్కడికక్కడే మృతిచెందినట్లు బాధిత గిరిజన రైతు లక్ష్మణ్‌నాయక్ వాపోయాడు. మృతిచెందిన ఆవు వ విలువ సుమారు 80వేల రూపాయలు ఉంటుందని తెలిపాడు. నిరుపేద గిరిజన రైతుకు చెందిన ఆవు పిడుగుపాటుకు గుర్రై మృతిచెందడం పట్ల కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, తాండనాయకులు విచారం వ్యక్తం చేస్తూ బాధిత గిరిజన రైతును ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు. కాగా పిడుగుపాటుకు గుర్రై తన తల్లి మృతిచెందిన విషయం తెలియక ఆవుపెయ్య తల్లి ఆవు వద్ద పాలకొరకు తాపత్రయపడడం తాండవాసులను కంటనీరు పెట్టించింది. ఈ విషయాన్ని మేజర్‌న్యూస్ ఫోన్‌ద్వారా మాడ్గుల నాయబ్ తహసీల్దార్ రాజశేఖర్‌రెడ్డికి వివరించగా బాధితుడికి ప్రభుత్వపరంగా తగిన న్యాయం జరిగేందుకు మృతిచెందిన ఆవు, బాధిత రైతు వివరాలు సేకరించారు.


మృతి చెందిన తల్లి ఆవు వద్ద పాల కొరకు తాపత్రయపడుతున్న ఆవుపెయ్య

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం : మునిగొండ శేఖర్



**మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 7) :** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరిఫ్ తన స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన బక్రీద్ వేడుకల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఓబీసీ సెల్ కన్వీనర్ మునిగొండ శేఖర్ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మునిగొండ శేఖర్ మాట్లాడుతూ బక్రీద్ ఒక అపూర్వమైన పండుగ అని హజ్రత్ ఇబ్రాహీమ్, హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాంల త్యాగాలను స్మరించుకునే త్యాగోత్సవం అని పేర్కొన్నారు. మనిషి తనను తాను తగ్గించుకొని, వినమ్రపూర్వకంగా అల్లా ఔన్నత్యాన్ని, ఆయన ఘనతను కీర్తించే గొప్పరోజని తెలిపారు. ఏ సంతోషకార్యమైనా నలుగురితో పంచుకోవాలని, కేవలం మన గురించి మాత్రమే కాకుండా సమాజం గురించి ఆలోచించాలని తెలిపే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డబిల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ సంజీవ రావు, శ్రీరాం రెడ్డి, సాయి బాబా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఇమ్రాన్, దుద్దు సందీప్, వెంకటేష్, మురళి, బాలు, శంకర్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఇష్టారాజ్యంగా ఆహార పదార్థాల తయారీ

మొదటిపేజీ తరువాయి... యజమానులు ప్రజారోగ్య విషయాన్ని పెడచెవిన పెట్టి, నాణ్యతా ప్రమాణాలు లేని ఆహారాన్ని వినియోగదారులకు వడ్డిస్తున్నారు. దీంతో వ్యాపారులకు ఆదాయం దండిగా ఉన్నా, ప్రజలు మాత్రం అనారోగ్యాల భారిన పడుతున్నారు. రుచి, ఆకర్షణ కోసం వివిధ రకాల రంగులు, ఇతర రసాయనాలను వినియోగించడంతో వాటి ప్రభావం ప్రజల ఆరోగ్యంపై పడుతోంది. మేడ్చల్ పట్టణంలో నిర్వహించే ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో భోజనాలకు వెళితే అనారోగ్యాన్ని కొని తెచ్చుకోవాల్సిన దుస్థితి పురపాలక సంఘం పరిధిలోని ప్రజలకు నెలకొంది. మేడ్చల్ పురపాలక సంస్థ పరిధిలోని ఆహారభద్రత శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో పలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. పురపాలక సంఘం పరిధిలో ఇంత ఆహార కల్తీ జరుగుతున్న పట్టించుకోవాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టించుకోకపోవడంతో సదరు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు అడ్డగోలుగా రెచ్చిపోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల యజమానులకు ఆడిందే ఆట, పాడిందే పాటగా కొనసాగుతోంది. పూర్తిగా కుళ్ళిపోయిన మాంసంకు మసాలా దట్టించి వండి వడ్డిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా మాంసాహార హెరీటల్ నిర్వహిస్తున్న పలు ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులు కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదనే విమర్శలు జోరుగానే వినిపిస్తున్నాయి. సగం ఉడకబెట్టిన మాంసం పదార్థాలు, పచ్చిమాంసం వంటి వాటిని రోజులు తరబడి ఫ్రిజ్లో భద్రపరిచినవి, కోటింగ్ వేసినవి, రాత్రి పూట వ్యాపారం పూర్తయిన తర్వాత మిగిలినవి కూడా ఫ్రిజ్‌లలో నిల్వ ఉంచి ఉదయమే అమ్మేస్తున్నారు. దాదాపుగా అన్ని హెరీటళ్ళలో ఇదే తంతు జరుగుతోంది. అలాగే వంట సమయంలో వినియోగించే వస్తువులు నాసిరకమైనవిగా ఉంటున్నాయి. రుచి, రంగులను వాసనతో ఆహార పదార్థాలు ఉండేలా రసాయనాలను వినియోగిస్తున్నారు. ఆహార పదార్థాల మీద పైపై కోటింగ్‌తో ప్రజలను ఆకర్షిస్తూ వారి ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యాపారాలు చేస్తూ లక్షలు కూడబెట్టుకుంటు న్నారు. దీంతో వ్యాపారులు ప్రజల ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి నిల్వ ఉన్న ఆహారాన్ని, చనిపోయిన కోళ్ళ కుళ్లిపోయిన మాంసాన్ని వండి నిర్భయంగా వడ్డిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆహారభద్రత చట్టం 2006, 2011 ప్రకారం హెరీటళ్ళలో అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించవచ్చు. అలాగే చట్టంలో పేర్కొన్న సెక్షన్ 51, 52ల నిభంధనల ప్రకారం ఆహారం కల్తీ చేసినా, నిల్వ ఆహారం వడ్డించినా, సరైన ప్రమాణాలు పాటించకపోయిన హెరీటల్ యజమానులపై కేసులు నమోదు చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవచ్చు. అధికారులు ఉదాసీన వైఖరి వల్ల ప్రజల జేబుకు చిల్లు పడటమే కాకుండా ప్రజల ఆరోగ్యం నాశనమవుతోంది. ఇప్పటికైనా ప్రజల ఆరోగ్య, ఆహార కల్తీ నియంత్రణ అధికారులు, విజిలెన్స్ అధికారులు, పురపాలక శాఖ అధికారులతో కలిసి మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై మరిన్నితనిఖీలు నిర్వహించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని, మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో కల్తీలకు పాల్పడుతున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




చాయ్ అమృత్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్

**శిక్షణ లేకుండా...:**

ఆహార పదార్థాలు తయారు చేసేవారు(కుక్) తప్పనిసరిగా శిక్షణ పొందాలి. కానీ చాలామంది కొద్దిరోజుల పాటు హెూటళ్లలో పనిచేసి కుక్ గా అవతారమెత్తుతున్నారు. కొందరు ఏకంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇటువంటి వారిపై నిఘా పెంచడంతో పాటు ఆహార తయారీపై అవగాహన కల్పించాల్సిన అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదు.

**చికెన్ నూడిల్స్ తిని ఆస్పత్రి పాలైన జయంతి**

మేడ్చల్ పురపాల సంఘం పరిధిలోని కేఎల్ఆర్ వెంచర్‌లో గల శివాజీ విగ్రహం సమీపంలో తుమ్మల గాంధీ యాదవ్ ఏర్పాటు చేసిన ఛాయ్ అమృత్ అనే ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో గురువారం సాయంత్రం చికెన్ నూడుల్స్ ఆర్డర్ పై పార్సెల్ జయంతి అనే మహిళ తన ఇంటికి తీసుకెళ్లి చికెన్ నూడుల్స్ తిన్న గంటన్నర అనంతరం జయంతి అనే మహిళ కాళ్లు, చేతులు వాపులు వచ్చాయి. అప్పటికే అర్ధరాత్రి సమయం కావడంతో మరుసటి రోజు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వెళ్లిన ఆరోగ్య పరిస్థితి మెరుగు కాకపోవడంతో శనివారం ఉదయం మేడ్చల్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి వైద్య సేవలు అందుకుంటుంది. ఇప్పటికైనా నాణ్యమైన ఆహారం అందించని చాయ్ అమృత్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌తో పాటు మేడ్చల్ పురపాల సంఘం పరిధిలో ఉన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ బట్టు నాగిరెడ్డిని పురపాల సంఘం ప్రజలు కోరుతున్నారు.



చాయ్ అమృత్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో చికెన్ నూడుల్స్ తిని అనారోగ్యానికి గురై మేడ్చల్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జయంతి

# కీసర బీజేపీలో నూతన నేతలకు పదవులు

### కోల బాలరాజు యాదవ్ నేతృత్వంలో కొత్త కార్యవర్గం ఏర్పాటు

కీసర,మేజర్ న్యూస్ (జూన్ 7):కీసర మండల బీజేపీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. మండల బీజేపీ అధ్యక్షుడు కోల బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులను నియమించారు. పార్టీ పట్ల నిబద్ధతతో, బలోపేతానికి కృషిచేసే వారిని ఎంపిక చేసినట్లు తెలిపారు.జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మండల ఇన్‌చార్జ్ గణపురం శ్యామ్ సుందర్ శర్మ సూచనల మేరకు ఈ నియామకాలు జరిగాయని పార్టీ వర్గాలు తెలియజేశాయి.

**ఉపాధ్యక్షులు:** ఉట్కూరి పవన్ గౌడ్ (గోధుమగుంట), తోకటి దుర్గేష్ (తిమ్మాయిపల్లి), చిందం సంధ్యారాణి (చీర్యాల), కోల మహేందర్ యాదవ్ (చీర్యాల)

**ప్రధాన కార్యదర్శులు:** నల్ల వెంకటరెడ్డి (కీసర), అబ్రబోయిన నాగరాజ్ (భోగారం) **కార్యదర్శులు:** డొంకెని శాలిని (చీర్యాల), పైళ్ల శ్రీనివాస్ రెడ్డి (నర్సంపల్లి), దేశం రాజేంద్ర ప్రసాద్ గౌడ్ (కరీంగూడ), గడ్డం శ్రీనివాస్ (భోగారం) **కోశాధికారి:** తర్రె సత్యనారాయణ (యాదగిరిపల్లి)ఈ సందర్భంగా కీసర మండల బీజేపీ అధ్యక్షుడు కోల బాలరాజు యాదవ్ మాట్లాడుతూ, "బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని" అన్నారు. నూతన నాయకత్వంతో పార్టీకి కొత్త ఊపు వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పెద్దేముల్ ఎస్సైగా ప్రశాంత్ వర్ధన్

పెద్దెముల్, మేజర్ న్యూస్ (జూన్ 07)ః పెద్దేముల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ప్రశాంత్ వర్ధన్ శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శాంతి భద్రతలో పోలీసులకు ప్రజల సహకరించాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్

# పురుషోత్తం కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్



కందనెల్లి గ్రామంలో అంపల్లి పురుషోత్తం కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి

పెద్దెముల్, మేజర్‌న్యూస్ (జూన్ 07)ః
కందనెల్లి గ్రామంలో రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన మాజీ వీఆర్వో అంపల్లి పురుషోత్తం కుటుంబ సభ ఖ్యులను శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్విప్ పి.మహేందర్రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. అధైర్యపడకుండా మ ముందు కు సాగాలని వారికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట కరణం పురుషోత్తం రావు, మాజీ సర్పంచ్లు మోహన్రెడ్డి, లియాఖత్ తదితరులు ఉన్నారు.

# పెద్దేముల్ మండలంలో ఘనంగా బక్రీద్



పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో ముస్లీంసోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ సర్పంచ్

పెద్దెముల్ మేజర్‌న్యూస్(జూన్ 07)ః పెద్దేముల్ మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లీం సోదరులు బక్రీద్ పండగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఈద్గావద్ద ప్రార్థనలు చేసిన అనంతరం బందుమిత్రులను కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. కులమతాలకు అతీతంగా మిత్రులను ఇంటికి పిలిచి ప్రత్యేకంగా తయారు చేసిన షూర్ కుర్మాను అందజేశారు.

# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు..



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 07):** బక్రీద్ పండగను ముస్లింలు శనివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్దా తేడా లేకుండా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు ప్రజాప్రతినిధులు, తదితరులు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు.

# ఆత్మీయతకు ఆదరణకు ప్రతీకగా నిలిచేది బక్రీద్ పండగ



▸ దాన గుణం కలిగిన మానవత్వం గొప్పది ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 07)**
ఆత్మీయతకు ఆదరణకు ప్రతీకగా నిలిచేది బక్రీద్ పండుగా అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. శనివారం ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి స్థానిక మసీదులకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బక్రీద్ పండుగ నేపథ్యంలో ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యే ప్రార్థనలు ఆచరించారు. మత గురువు బక్రీద్ పండుగ పర్వదిన విశిష్ఠతను వారికి వివరించారు. అనంతరం ముస్లిం సోదరులు పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ అలింగణం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్టణంలోని ఈద్గా వద్దకు చేరుకొని ముస్లీం, మైనార్టీలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశంలో ప్రజలంతా సోదరాభావంతో మెలిగి ప్రశాంత వాతావరణంలో పండుగలను ప్రజలంతా కలిసి మెలిసి జరుపుకోవాలని ఆయన సూచించారు. ఏ మతమైనా తనకున్నంతలో ఇతరులకు దానం చేయమని బోధిస్తుందని అన్ని గుణాలలోకెల్లా దాన గుణమే ఉత్తమమైందని ఆయన చెప్పారు. ఆకలి అనేది అందరికీ సమానమైనదని అందుకోసం ఈ పండుగ సందర్భంగా నిరుపేద కుటుంబాలకు వారుశక్తి కొలది దానధర్మాలు చేస్తూ కొంత మంది ఆకలినైనా తీర్చగలిగామని వారుసంతృప్తి చెందుతారు అని ఎమ్మెల్యే సూచించారు. మతం ఏదైనా దానగుణం కలిగిన మానవత్వం గొప్పదని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, సంఘ సేవకులు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము, నాయకులు యాటనరసింహ గుర్రం కేశవులు, మానయ్య, జగన్.వరాజీఎంపీపీ అనిత విజయ్. మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులువంగ్లీ రాములు. అప్పం శీను. జేఏసీ చైర్మన్ శివలింగం.మార్కెట్ కమిటీడైరెక్టర్ శ్రీశైలం. ప్రసాద్. పూసలి పరమేష్.కల్వకుర్తి నియోజకవర్గ వికలాంగుల సంఘం ఇన్చార్జ్ సుక్క వెంకటయ్య. కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. కేఎన్ఆర్ యువసేన జిల్లా నాయకులు విజయ్ రాథోడ్. శీను నాయక్. పెయింటర్ సంఘం అధ్యక్షులు మహేష్. మహేష్ .నరసింహ.శివ. మహేష్. మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, మాసూం ,మెకానిక్ బాబా,ఖాదర్ ఖాద్రి.ఖలీల్.కరీం.రహీం.ఫరీద్. అలీమ్.రఫీ. ఖలీమ్.చాంద్ పాషా. నాసర్.సయ్యద్. అజీజ్. మస్తాన్. జహంగీర్.గౌస్. వివిధ మసీదుల మత గురువులు మజీద్ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అనాథ వృద్ధురాలి అంతిమ సంస్కారాలకు సురక్ష సేవా సంఘం ఆర్థిక సహాయం అందజేత



జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో అనాథ వృద్ధురాలికి ఆర్థిక సహాయం అందజేస్తున్న సురక్ష సేవా సంఘం ప్రతినిధులు

**అబ్దుల్లాపూర్, మేజర్‌న్యూస్ (జూన్-07) :** అనారోగ్యంతో మృతిచెందిన అనాథ వృధ్దురాలి అంతిమ సంస్కారాలకు సురక్ష సేవా సంఘం సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకుటన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ జెఎన్ ఎన్‌యూఆర్ఎం కాలనీలో నివాసం ఉంటున్న సుశీలదేవి(75) పిల్లలు దూరం అవడంతో ఒంటరిగానే జీవిస్తుంది. ఈ మద్య మృతురాలు అస్వస్థతకు గురై దవాఖానలో చికిత్స పొందుతూ శనివారం ఉయదం మృతి చెందింది. దీంతో ఆమె శవాన్ని జెఎన్ఎన్‌యూఆర్ఎంలోని తన నివాసానికి తీసుకువచ్చా రు. అంత్యక్రియలు చేసేందుకు బంధువులు ఇబ్బంది పడుతున్నట్లు స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న సురక్ష సేవా సంఘం సభ్యులు విరాళాలు సేకరించి అంత్యక్రియలకు కావాల్సిన రూ. 12వేలను సమకూర్చారు. ఈ మేరకు సేకరించిన డబ్బులను మృతురాలి బంధువులకు అందజేశారు. ఎవరు లేని అనాథ వృద్ధురాలి అంత్యక్రియల నిర్వాహణకు సురక్ష సేవా సంఘం సభ్యులు స్పందించి ఆర్థికంగా సహకరించినందుకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, సురక్ష సేవా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల



బడిబాట కార్యక్రమంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

**మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్07):**
ప్రభుత్వ సహకారం తోడ్పాటుతో సుభాన్ పూర్ ఉన్నత పాఠశాల ఉత్తమ పాఠశాలగా రూపొందిందని హెచ్ఎంజి. శ్రీశైలం అన్నారు. లయన్స్ క్లబ్ సహకారంతో విద్యార్థులకు సైకిలు పంపిణీ చేశారు. శనివారం సుభాన్ పూర్, దుబ్బచెర్ల గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగ ఇంతింత కర పత్రాలను తల్లి దంద్రులకు పంపిణీ చేస్తూ మాట్లాడారు.

డిజిటల్ తెర,ల్యాబ్, ప్రత్యేక గ్రంథాలయం, శుద్దినీటి యంత్రం, మరుగుదోడ్లు, చేతులు శుభ్రం చేసుకోవడానికి నల్లాలు తదితర సదుపాయాలను కల్పించారన్నారు. క్రీడ సామాగ్రి సైతం సమకూర్చారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్ద డంలో గ్రామ యువకుల పాత్ర ఎంతో ఉందని వారిని ఆయన అభినందించారు. అందుకే మీ పిల్లలను సర్కారు బడిలోచేర్పించాలని విజ్ఞప్తి చేశారు. సందర్భంగా దుబ్బచెర్ల నుండి సుభాన్ పూర్ (2కెఎం) గ్రామానికి బస్సు సౌకర్యం కలిగించాలని తల్లిద్రండులు, విద్యార్థులు ఆర్టీసీ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో సుభాన్ పూర్,దుబ్బాచర్ల గ్రామల నాయకులు గుత్తి పాండు, ఎం డి.జంగీర్ పాష, ఉపాధ్యాయులు శిరీష,వెంకట్ స్వామి,హేమలత, అనిల్ కుమార్,రాజేశ్వరి,గుత్తి రాజు తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు ముందుకు తీసుకెళ్దాం..




**మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 7):** ప్రభుత్వ పాఠశాలలను ముందుకు తీసుకెళ్తాం అని మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని ప్రో. జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్ధుల తల్లిదండ్రులతో ప్రధానోపాధ్యాయులు నిరంజన్ ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరంకి గానూ పాఠశాలలో విద్యార్ధుల సంఖ్యను పెంచుతున్నామని నూతన తరగతి గదులు పూర్తి అయ్యాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి ఒక్క విద్యార్థి చదువుకునే విధంగా తయారుచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మర్కెట్ కమిటి మజీ వైస్ చైర్మన్ బుద్దోళు శ్రీరాములు, నాయకులు శ్రవణ్‌కుమార్, గాంగాధర్, శివగంగాతో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమానికి సగానికిపైగా ఉపాధ్యాయుల డుమ్మా

- ఎంఈఓ అకస్మిక తనిఖిలో కనరాని ఉపాధ్యాయులు
- పాఠశాలలను వదిలి విహారయాత్రలు
- ప్రభుత్వ లక్ష్యానికి యదేశ్చగా తూట్లు
- పలు స్కూళ్ల తనిఖిలో కానరాని ఉపాధ్యాయులకు మెమోలు జారీ

**మహేశ్వరం, మేజర్ న్యూస్ (జూన్07) :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతియేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అనేక వసతులు క ల్పించి విద్యార్థులను ఆకర్షిస్తున్న పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ప్రభుత్వ ఆదేశాలను లెక్కచేయకుండా వ్యవహరిస్తున్న తీరుపై పలు విమర్శిలు వినిపిస్తున్నాయి. విద్యాశాఖ ఈ నెల 6 నుండి 20 వరకు బడిబాట కార్యక్రమంతో బడిబయట ఉన్న విద్యార్థులను, బాలకార్మికులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా చోరవ తీసుకుంటున్నారు. ఇందులో ప్రముఖ పాత్ర పోషించాల్సిన పలు పాఠశాలలో ఉపాధ్యాయులు ఏలాంటి సమాచారం లేకుండా నిర్ణయించిన లక్ష్యాలను మరిచి సెలవుల్లో విహరిస్తున్నారు. ఇప్పటికే ప్రజల్లో ప్రభుత్వ బడులపై నమ్మకం లేక తన స్థోమతను మించి తమ పిల్లల భవిష్యత్ కోసం అప్పులు చేస్తూ ప్రైవేటు పాఠశాలల వైపు మోగ్గు చూపుతున్నారు. ప్రభుత్వం కోట్ల రుపాయలు ఖర్చు చేస్తూ మౌళిక వసతులు కల్పిస్తున్నా ప్రభుత్వం నిర్ధేశించిన స్థాయిలో విద్యార్థుల సంఖ్యను అందుకోలేక పోతున్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఉన్న చోట విద్యార్థుల సంఖ్య లేనికారణంగా అనేక పాఠశాలలు మూతపడే స్థితిలో ఉండటం వల్ల వారి ఉనిఖి కొల్పొయే పరిస్థితులు ఉంటున్నాయి. బడిబాట కార్యక్రమంలో పాల్గొనకుండా గతంలో చేసిన ప్రచార పోటోలను ఇప్పుడు చేసినట్లుగా చూపి తప్పుదోవ పట్టిస్తున్న ఆరోపణలు అనేకంగా వినిపిస్తున్నాయి.

★**బడిబాటకు హజరుకాని ఉపాధ్యాయులపై చర్యలు తప్పవు**

**మహేశ్వరం విద్యాధికారి కస్నా నాయక్**

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను విద్యాధికారి కస్నా నాయక్ శనివారం తనిఖి చేపట్టారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా అయా గ్రామాలలో ఉన్న ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలంటూ ఇంటింటి ప్రచార కార్యక్రమం చేయాల్సి ఉన్నా సగానికిపైగ ఉపాధ్యాయులు పాల్గొనకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా బడిబాటలో పాల్గొనకుండా తమ సోంత పనుల్లో లీనమైన ఉపాధ్యాయులను తనిఖిలో గుర్తించామని వారికి మెమోలు జారీ చేయడం జరిగిందన్నారు.

# బక్రీద్ సందర్భంగా పోలీసుల భద్రత చర్యలు



**జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 07):** (ఈద్-ఉల్ ఆజ్ హా) బక్రీద్ పండగ నేపథ్యంలో మహేశ్వరం డిసిపి డి సునీత రెడ్డి, బాలాపూర్ ఇన్స్పెక్టర్ ఎం సుధాకర్, ఇతర సబ్ ఇన్స్పెక్టర్లతో కలిసి జల్ పల్లి, షాహినగర్, పహాడీ షరీఫ్ పరిధిలో గల మసీదులు, ఈద్గాల వద్ద పోలీసుల ప్రత్యేక భద్రత చర్యలు ఏర్పాటు చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పండుగ సంతోషంగా జరుపుకునే విధంగా చర్యలు తీసుకున్నారు. మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి నేతృత్వంలో పలు మసీదులు, ఈద్గాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ముస్లిం సోదరులకు (ఈద్-ఉల్-ఆజ్ హా) బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

# తాండూరులో ఘనంగా బక్రీద్ వేడుకలు



బక్రీద్ వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం.

▶▶ ఈద్గా మసీదుల్లో సామూహిక ప్రార్థనలు. ▶▶ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, తదితరులు.

**తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 07):** తాండూరు పట్టణంలో శనివారం నాడు బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈద్గా,మసీదుల్లో సామూహిక ప్రార్థనలు చేశారు. పట్టణ సమీపంలోని ఖంజాపూర్, చెంగేష్ పూర్ రోడ్డు సమీపంలో ఉన్న ఈద్గాలల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండగ భక్తి,త్యాగం, కరుణ,విశ్వాసం,అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుంది అని వారు పేర్కొన్నారు. మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ మెంబర్ శుభప్రద్ పటేల్,తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు:ధారాసింగ్, కరణం పురుషోత్తం రావు, అబ్దుల్ రావూఫ్,అప్పు,బంటు వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు. తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు టౌన్ సీఐ సంతోష్ కుమార్,రూరల్ సీఐ నగేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి
# ఇందిరమ్మ ఇళ్లను అందిస్తాం..

**డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి**



లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందిస్తున్న డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 07):** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తామని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి పేర్కొన్నారు. శనివారం కుల్కచర్లలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి ప్రొసీడింగ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. పేదల సంక్షేమం కోసం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల హామీలన్నీ నెరవేర్చిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో పారదర్శకత పాటించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఆనందం స్థానిక నాయకులు కృష్ణారెడ్డి, మోత్కూర్ వెంకటేష్, వేపూరి నర్సింలు, ఐలగారి కృష్ణయ్య, గాదే వెంకటేష్, మైపాల్, దంతే మంగమ్మా, బైరం లక్ష్మి, వేపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు ప్రాంతం ప్రజల విశ్వాసం కోల్పోవడంతోనే
# రోహిత్ రెడ్డి ఓటమి చెందారు

▶▶ ప్రజలను మభ్యపెట్టడానికే తప్పుడు ప్రకటనలు చేస్తున్నారు. ▶▶ తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి వెల్లడి.

**తాండూరు మేజర్ న్యూస్(జూన్ 07):** తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టడానికి ఏదేదో అభివృద్ధి చేశానని తప్పుడు ప్రకటనలు ఇస్తున్నాడని తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం నాడు బాల్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. రోహిత్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా హంగామా చేయడం, గతంలో తానే అభివృద్ధి చేశానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని బాల్ రెడ్డి మండిపడ్డారు. రోహిత్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదని బోగస్ జీవో కాపీలను తెచ్చి అందరినీ దగా చేశాడని ఆయన అన్నారు. అభివృద్ధి చేస్తే రోడ్ల పరిస్థితి ఇంత అధ్వానంగా ఎందుకు ఉంటుందని ,జింగూర్తి దగ్గర ఇండస్ట్రియల్ పార్క్ పనులు ఎందుకు ప్రారంభించ లేదు అని,నర్సింగ్ కాలేజ్,బషీరాబాద్‌లో జూనియర్ కాలేజ్‌లు తరగతులు ఎందుకు ప్రారంభించలేదని, అలాగే తాండూరులోని చిలుక వాగు,కోట్ పల్లి,జుంటిపల్లి ప్రాజెక్టుల పనులు ఎందుకు ప్రారంభించలేదని ఆయన ప్రశ్నించారు. కోతగా గెలుపొందిన మనోహర్ రెడ్డి కొద్దికాలం లోన్ కోట్లాది రూపాయల నిధులు తెచ్చి ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నాడని బాల్ రెడ్డి పేర్కొన్నారు. ఎమెల్యే మనోహర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోని ప్రత్యేక నిధులు రాబట్టడానికి ఎంతో కృషి చేస్తున్నారని మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బాల్ రెడ్డి పేర్కొన్నారు. రోహిత్ రెడ్డి తమ ఉనికి కోసం ప్రకటనలు చేస్తున్నారే తప్ప తాండూరు ప్రాంతంపై



ఎలాంటి ప్రేమ లేదని ఆయన అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**ప్రధానోపాధ్యాయుడు శంకర్**




**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 07):** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య ఉంటుందని ప్రధాన ఉపాధ్యాయుడు శంకర్ పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని ఘణపూర్ లో ఇంటింటి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం లాంటి ఎన్నో సదుపాయాలు కల్పించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ స్థానికులు శ్రీనివాస్, వెంకట్రాములు, రంగారామ్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బొడ్రాయి బోనాల పండుగ వేడుకలు..



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 07):** కుల్కచర్ల మండల పరిధిలోని కామునిపల్లిలో బొడ్రాయి బోనాల పండుగ వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. సాయంత్రం డప్పు దరువులతో పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, యువకుల కేరింతల మధ్య మహిళలు బోనాలతో బొడ్రాయి వద్దకు బయలుదేరి వెళ్లారు. భక్తిశ్రద్ధలతో బొడ్రాయికి బోనాల సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ధమ్మాయి గూడ మున్సిపాల్ అహ్మద్ గూడలో ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన ఘనంగా నిర్వహణ



**కీసర,మేజర్ న్యూస్, (జూన్ 7):** ధమ్మాయి గూడ మున్సిపాల్ పరిధిలోని అహ్మద్ గూడ గ్రామంలో శనివారం జరిగిన ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ధమ్మాయి గూడ మున్సిపాల్ అధ్యక్షుడు ముప్ప రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ **సందర్భంగా ముప్ప రామారావు మాట్లాడుతూ,** "ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ప్రతి లబ్ధిదారు కుటుంబానికి సొంత ఇల్లు కలిగించడం ప్రభుత్వ సేవల్లో గొప్పదిగా ఉంది. ఈ కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలకు భద్రత కల్పించడం తప్పనిసరి. మా పార్టీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది. ఇల్లు పొందిన ప్రతి వ్యక్తి కాంగ్రెస్ పార్టీ పట్ల రుణపడి ఉండాలి. ఇలాంటి పథకాలు మరింతగా అమలు కావాలనే మా ఆకాంక్ష," అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు ఏనుగు సంజీవరెడ్డి, మున్సిపల్ జనరల్ సెక్రటరీ, హమ్మద్ గూడ మాజీ సర్పంచ్ గండి యాదగిరి గౌడ్, మహిళా అధ్యక్షురాలు శోభారాణి, సీనియర్ నేతలు దిలీప్ కుమార్ (కౌన్సిలర్), గోవింద్ సింగ్, బజరంగి, ఆనంద్, భరత్, మహిళా నాయకురాలు మునీశ్వరి, బాలమని తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్తారు కాలనీలో నివసించే లబ్ధిదారు కవిత మహేందర్, పోలే యాదయ్య కాలనీలో నివసించే లక్ష్మీ రమేష్ గారు తమ ఇళ్లకు శంకుస్థాపన చేశారు.



## ఇండ్లులేని పేదలకు ఇండ్లు మంజూరు చేసిన

# ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదే...



ఇందిరమ్మ ఇంటి నిర్మాణ భూమిపూజలో ఏఎంసి మాజీ చైర్మన్ కిషన్‌రెడ్డి

- మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 07):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం రెండు దఫాలుగా అధికారం చేపట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పేదలకు ఇస్తామన్న 3లక్షల రూపాయల నిధులతో డబుల్‌బెడ్‌రూంలు మాడ్గుల మండలానికి అందని ద్రాక్షగానే మిగిలిపోగా నేడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లులేని నిరుపేదలందరికి 5లక్షల రూపాయల నిధులతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు,ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైతం కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలో మట్టిమిద్దెలు, పెంకుటిళ్ళు, పూరిగుడిసెల్లో నివాసాలు ఉంటున్న నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా మూడు విడతలుగా ఇండ్లు మంజూరుచేయడం జరిగిందని, గతంలో, ప్రస్తుతం ఇండ్లులేని నిరుపేదలందరికి ఇండ్లు మంజూరుచేసిన, చేస్తున్న ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని ఆయన ఉద్ఘాటించారు. ఈ మేరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మండల పరిధిలోని కొల్కులపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు పోలె సంధ్య, ఈర్ల సరిత, నాగిల్ల రేణుక, చాట్ల రజిత, పోలె బిక్కమ్మలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శనివారం మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, ఇందిరమ్మ కమిటి సభ్యులు, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏఎంసీ మాజీ చైర్మన్ భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్కులపల్లి గ్రామపంచాయతిలో ఇండ్లులేని నిరుపేదల ఇబ్బందులు వివరించిన వెంటనే సానుకూలంగా స్పందించి ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి గ్రామస్థుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సమర్ధవంతంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్ణీత కొలతల్లో ఇండ్లు నిర్మించుకొని నిర్మాణ పురోగతిని బట్టి బిల్లులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు కొత్త మల్లయ్య,పడాల కృష్ణయ్య, పడాల రాములు, యాదయ్య, జంగయ్య, ఆనంద్, సాధ్వీజన్, జెనిగెల దుర్గాప్రసాద్ యాదవ్, శ్రీను, నరేష్, రమేష్, సతీష్, శివ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొల్కులపల్లి గ్రామానికి చెందిన పడాల కిషన్ ఏర్పాటుచేసిన ఇస్తార్ తయారు కుటిరపరిశ్రమ ప్రారంభోత్సవంలో ఏఎంసి మాజీ చైర్మన్ ముఖ్య అతిధిగా హాజరై ఇస్తార్ తయారీ మిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు.



# అధికారం ఏ ఒక్కడి సొత్తుకాదు

- ప్రజాభిమానం కన్నా మించింది లేదు
- పదేళ్లు ప్రజలను కాల్చుకు తిన్నారు
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ద్వజం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 07): ఎప్పుడైనా అధికారం అనేది ఒక్కరి సొత్తు కాదని, అదికారంలో ఉన్నాం కదా అని ఇష్టం వచ్చిన విదంగా పాలించిన వారు నేడు ఇండ్లకు పరిమితం అయ్యారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు. శనివారం కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామం లో నూతనంగా నిర్మించిన అంగన్ వాడీ కేంద్రం, వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై, నాయకులపై తీవ్రంగా ద్వజమెత్తారు. కొంతమంది రాజకీయ అవగాహన లేని దద్దమ్మలు తమ గురించి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని, పదేళ్ల కాలంలో ఎవరు ఎక్కడ ఏం చేశారో చిట్టా తేలుస్తాన న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల గురించి తప్పుగా మాట్లాడుతున్నారని, వారు చేయలేని పనులు చేస్తుంటే ఓర్వలేక విషం కక్కుతున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ఇస్తుందని గ్రామాలలో విడతల వారిగా లబ్దిదారులందరికీ ఇండ్లు అందించడం జరుగుతుందన్నారు. ఒంటెద్దు పోకడ లు పోయిన వారి కింద రాజకీయాలు చేసి అదేదోరణి అవలంబిస్తూ అడ్డగోలుగా మాట్లాడితే ఖబర్దార్ అని హెచ్చరించారు. ప్రజల నుండి అభిమానం సంపాదించాలంటే సేవ చేయాలని కానీ బీఆర్ఎస్ నాయకులు ప్రజలను పదేళ్లుగా కాల్చుకుని తిన్నారన్నారు. దోచుకుని దాచుకోవడం కోసమే రాజకీయాలు చేస్తూ ప్రజా సమస్యలను పట్టించుకోని వారా మా కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే ది అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి దంపతులు, మార్కెట్ కమిటీ డైరక్టర్ కరుణాకర్, సీనియర్ నాయకులు యెన్నం శ్రీధర్ రెడ్డి, పటోళ్ల జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ జెడ్పిటిసి విశాలతో కలసి అంగన్‌వాడీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## ఘనంగా బక్రీద్...



**మణికొండ,మేజర్‌న్యూస్(జూన్7):** బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ ఆరిఫ్, మహమ్మద్ రియాజుద్దిన్ పటేల్, మహమ్మద్ మునాఫ్, మహమ్మద్ అక్బర్, సాదిక్, సయ్యద్, పాజిల్, తక్బిర్, భాషా, ఫజులూర్, రహమాన్, ముజాహిద్, ఫజులూర్ రహమాన్, ముజాహిద్, అజాజ్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ.వి.ఎఫ్. ఆద్వర్యంలో

# అన్నదాన కార్యక్రమం...



**మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 7):** ఇంటర్‌నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆద్వర్యంలో శనివారం మణికొండ మున్సిపల్‌లోని మర్రిచెట్టు సర్కిల్ వద్ద ఐ.వి.ఎఫ్. రంగారెడ్డి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు బండ సంయుక్త ఆద్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటుచేయగా ముఖ్యఅధిధిగా టిపిసిసి ప్రచార కమిటి రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఐ.వి.ఎస్. ప్రధమ మహిళా ఉప్పల స్వప్న పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమకు తోచిన సాయంతో ప్రతి ఒక్కరికి సహాయాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.వి.ఎఫ్. మహిళా విభాగ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ అనూష, కోశాధికారి శ్వేత, అడిషనల్ జనరల్ సెక్రెటరీ లావణ్య, మాధురి, చవత, స్వప్న, కటకం శ్రీనివాస్ గుప్తా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజూల, అర్చన, జూబ్లిహిల్స్ ఐ.వి.ఎఫ్. మహిళా విభాగం అధ్యక్షురాలు స్వాతి, చింతల రజనీకాంత్ గుప్తా, లోకేష్, శ్రీనివాస్ ఆర్య వైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం అక్రమాలపై కమీషన్

# నోటీసులకు బిఆర్ఎస్ ఉలికిపాటు

– బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాముదిరాజ్



**కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 07):** పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పథకాలు, ప్రాజెక్టుల పేరుతో ఆ పార్టీ నాయకులు రాష్ట్రాన్ని దోచుకొని దాచుకున్నారని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా ముదిరాజ్ ఆరోపించారు. రాష్ట్ర సంపధను కొల్లగొట్టిన అవినీతిపరులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నటికి ఉపేక్షించ బోదని ఆయన హితవుపలికారు. కడ్తాల మండల కేంద్రంలో శనివారం మేజర్‌న్యూస్‌తో యాట నర్సింహ్మాముదిరాజ్ మాట్లాడుతూ కాళేశ్వరం అవినీతి అక్రమాలపై కమిషన్ నోటీసులు ఇస్తేనే మాజీ సీఎం కేసీఆర్, బిఆర్ఎస్ నాయకులు ఉలిక్కిపడుతున్నారని, నోటీసులు అందుకున్న వారు కమిషన్ ముందుకు హాజరైతే రాష్ట్ర ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని బెంబేలెత్తుతున్నట్లు యాట విమర్శించారు.. హైడ్రా ద్వారా భూ ఆక్రమణ దారుల గుండెల్లో గుబులు మొదలైందని, గత ప్రభుత్వ హాయంలో అడ్డగోలు భూఆక్రమణలకు కాంగ్రెస్ ప్రభుత్వం చరమగీతం పాడనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ లో దెయ్యాలు ఉన్నాయని స్వయంగా కేసీఆర్ కూతురు కవిత పేర్కొన్న నేపథ్యంలో ఫామ్ హౌస్ లో ఉన్న కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం పథకాలు అందిస్తుందని యాట వివరించారు. అవినీతి, అప్రజాస్వామిక విధానాలతో ప్రజా విశ్వాసం కోల్పోయిన బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారాలకు ఒడిగడుతున్నట్లు యాట నరింహ్మా ఆరోపించారు.

# వికారాబాద్‌లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు..





**వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 07):** తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకల్ని శనివారం వికారాబాద్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది. రోహిత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా వికారాబాద్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అనంతగిరి అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో వికారాబాద్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, యంగ్ లీడర్స్ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మరియు మాదిరెడ్డి పల్లి మాజీ ఎంపీటీసీ ఎం.విజయ్ కుమార్, యంగ్ లీడర్స్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు నిఖిల్ కిషోర్, రోహితన్న యువసేన వికారాబాద్ జిల్లా అద్యక్షులు ఉంగురు కృష్ణ ల ఆధ్వర్యంలో అనంతగిరిలో కేక్ కట్ చేశారు. దేవాలయంలో పూజారులు వేధ ఆశీర్వచనం, నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోహిత్ రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున హాజరై, రోహిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బి. కృష్ణయ్య, మాదిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్, స్టాలిన్ తేజ, బాలవర్ధన్ రెడ్డి, జగన్, ప్రవీణ్, రిషి, సుభాన్ రెడ్డి, గయాజ్, తిరుమలేష్,బందెయ్య, రవి, ఖలీల్, సోహెల్, హుబేద్, మరియు రోహిత్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్.డి గాయాజ్ ఇంటికి మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్.డి గయాజ్

వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 07): తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం వికారాబాద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు గాయాజ్, సుభాన్ రెడ్డి పైలెట్ రోహిత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పైలెట్ రోహిత్ రెడ్డి, వికారాబాద్ లో ఉన్న మైనార్టీ సెల్ అధ్యక్షుడు గాయాజ్ నివాసానికి వచ్చారు. పైలెట్ రోహిత్ జన్మదిన సందర్భంగా గాయాజ్ కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. అలాగే రాజకీయ రంగంలోనూ రాణించాలని ఆకాంక్షించారు. బక్రీద్ పండుగ ఉండటంతో గాయాజ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్‌బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి మోడీ సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలి...

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్



వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్07): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకు వెళ్లాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ తెలిపారు. శనివారం వికారాబాద్ మండల కార్యవర్గ సమావేశం మండలం అధ్యక్షులు శివరాజ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఇంటికి మోడీ యొక్క పథకాలను తీసుకెళ్లాలని కోరారు. అలాగే ప్రతి గ్రామంలో పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. గతంలో ఈ రాష్ట్రాన్ని పాలించినా టిఆర్ఎస్ గాని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ గాని తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. కావునా తెలంగాణ ప్రజలు భారతీయ జనతా పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాలలో భారత దేశాన్ని 4వ ఆర్థిక శక్తిగా నిలబెట్టారు అని ,టెర్రరిజాన్ని ప్రోత్సాహిస్తు న్న పాకిస్తాన్‌కి గట్టిగ బుద్ధి చెప్పారని, దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచారని తెలిపారు.

కావున తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా వేగవంతమయినా అభివృధి జరుగుతుందని అన్నారు. దానికన్నా ముందు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద్ రెడ్డి, వడ్ల నందు,అమరేందర్ రెడ్డి, బస్వలింగం, గోపాల్ రెడ్డి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు ప్రకటించడం జరిగింది. ప్రధాన కార్యదర్సులుగా బేగరి గోపాల్, మష్టి శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా నరేష్, ప్రవీణ్, సూర్య ప్రకాష్ రెడ్డి, సురేందర్ రెడ్డి,కార్యదర్శులుగా మల్లేష్, రాఘవేందర్ రెడ్డి,లక్ష్మి,యాదగిరి, కోశాధికారిగా పరమేష్‌లను నియమించారు.

# తాండూరు లోధూమ్ ధామ్‌గా జరుపుకున్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ బర్త్ డే వేడుకలు

## పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసిన రోహిత్ రెడ్డి



**తాండూరు మేజర్ న్యూస్ :(జూన్ 7)** తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం నాడు ధూమ్ ధామ్ గా జరుపుకున్నారు తాండూరు టౌన్ లోని తన నివాసంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మిత్రులు, తదితరులమధ్యలో కేక్ కట్ చేశారు. తాండూరు నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన నేతలు పెద్ద సంఖ్యలో రోహిత్ రెడ్డి నివాసానికి చేరుకొని బర్త్ డే వేడుకల్లో పాల్గొన్నారు. తన జన్మదిన వేడుకలకు హాజరైన వారికి రోహిత్ రెడ్డి ధన్యవాదములు చెప్పారు ఈ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు విట్టల్ రెడ్డి, శ్రీశైల్ రెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రవీందర్ రెడ్డి, రాజు గౌడ్, వీరేందర్ రెడ్డి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండగ

## బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 07): దోమ మండల కేంద్రం లో ఈద్గాలో జరిగిన బక్రీద్ వేడుకల్లో స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి పరిగి ఎమ్మెల్యే – డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరి, సోదరీమణులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి మట్లాడుతూ..

ముస్లిం సోదరులకు బక్రీద్ ఎంతో విశిష్టమైనదని,ఖురాన్‌లో చెప్పిన విధంగా పేద ప్రజలకు సహాయం అందించేందుకు ప్రతి వ్యక్తి తమ వంతు బాధ్యతగా పాటుపడాలని పిలుపునిచ్చారు.దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని తెలిపారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, దోమ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రామ్ చంద్ర రెడ్డి, కోదాడ కోర్టు జడ్జి ఉమర్, సొసైటీ డైరెక్టర్ జె. వెంకటయ్య,దోమ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, రాము,బంగ్లా యాదయ్య గౌడ్, శేఖర్, మల్లేష్ యాదవ్, బాబర్,కాంగ్రెస్ పార్టీ నాయకులుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ - అఫ్జల్ ఖాన్

## ప్రత్యేక ప్రార్థనలతో శాంతి సందేశం



శామీర్ పేట దర్గాలో ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులు

**శామీర్‌పేట, జూన్ 7 (మేజర్ న్యూస్):** త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని సీనియర్ ఉద్యమకారులు అఫ్జల్ ఖాన్ అన్నారు. శనివారం ఉదయం శామీర్‌పేట దర్గాలో ముస్లింలు పెద్ద ఎత్తున జమ అయ్యారు. తూముకుంట పురపాలక సంఘం పరిధిలోని ఈ దర్గాలో ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. శాంతి, ఐక్యతకు బక్రీద్ ప్రతీకగా నిలుస్తుందని అఫ్జల్ ఖాన్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యుడు మహమ్మద్ ముజీబుద్దిన్, మహమ్మద్ యూసఫ్, మతిన్, నజం, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సాకేత్ భూ సత్వ ఫేజ్-1లో
# విల్లాలు కొనుగోలు చేసి మోసపోయాం

**: సాకేత్ భూ సత్వ ఫేజ్-1 విల్లాలా నివాసితులు**

- ప్రాజెక్ట్ మొదలై 14 ఏళ్లు గడిచినా కనీస సౌకర్యాలు కల్పించలేదు
- తమ గోడును సైతం వెలుగులోకి తీసుకురావాలని కోరిన భూసత్వ నివాసితులు
- బిల్డర్ దురాశ ప్రయత్నాలు అడ్డుకుంటే కొత్త సమస్యలు సృష్టిస్తున్నారు
- అక్రమాలను ఎదుర్కొన్న వారిపై తప్పుడు కేసులు బనాయించారు
- నీటి సౌకర్యం కోసం రూ.75 వేల నుండి రూ.లక్ష వరకు ప్రతి విల్లా యజమాని నుండి వసూలు చేశారు



సమస్యలపై ధర్నా చేస్తున్న సాకేత్ భూ సత్వ ఫేజ్-1 విల్లాలా నివాసితులు

**మేడ్చల్, మేజర్ న్యూస్ (జూన్ 7) :** గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని సాకేత్ భూ సత్వ ఫేజ్-1లో విల్లాలు కొని మోసపోయామని సదరు విల్లాలా నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్ట్ మొదలై 14 ఏళ్లు గడిచినా, హెచ్ఎండిఏ ఇచ్చిన గడువు 2022 జూన్ 17 నాటికి దాటినా ప్రాజెక్ట్ లోని కనీస సౌకర్యాలు కల్పించలేదని శనివారం నేటి దినపత్రిక సూర్య ప్రతినిధినితో చెప్పుకున్నారు. 'రంగురంగుల బ్రోచర్లతో మభ్యపెట్టారు' అనే శీర్షికతో శనివారం సూర్య పత్రికలో వచ్చిన వార్త చదివి భూసత్వ నివాసితులు స్పందించారు. తమ గోడును సైతం వెలుగులోకి తీసుకురావాలని నేటి దినపత్రిక సూర్య ప్రతినిధిని కోరారు. భూ సత్వ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రదీప్ మాట్లాడుతూ సాకేత్ బిల్డర్లు తమను అన్ని విధాలా మోసం చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ విల్లాలను ఓపెన్ ప్లాట్ ప్రాజెక్ట్‌తో నిబంధనలకు విరుద్ధంగా కలిపి అమ్మారని, పరిమిత సౌకర్యాలు తమకు ఉన్నాయని, వాటిని ఓపెన్ ప్లాట్స్ కొన్నవారిని వాడుకోమన్నారని, ఫలితంగా ఇరువురి మధ్య విభేదాలు తలెత్తాయని తెలిపారు. బిల్డర్ దురాశ ప్రయత్నం అమలు కాకుండా అడ్డుకుంటే రోజు రోజుకు కొత్త సమస్యలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. అక్రమాలను ఎదుర్కొన్న వారిపై తప్పుడు కేసులు బనాయించారన్నారు. పురపాలక సంఘం నుంచి నీటి సౌకర్యం కొరకు రూ.75 వేల నుండి రూ.లక్ష వరకు ప్రతి విల్లా యజమాని నుండి సేకరించి కలుషిత నీటిని సరఫరా చేస్తున్నారని ఫలితంగా నివాసితుల ఆరోగ్యం దెబ్బతిని అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత చాలా ఏళ్ళుగా కమ్యూనిటీ మెయింటనెన్స్ దారుణంగా ఉందని, మెయింటైనన్స్ చార్జెస్ వివరాలు తెలుపాలని పలుమార్లు బిల్డర్‌ను కోరినా స్పందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోయారు. ఈ సమావేశంలో కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షురాలు సవిత, ప్రదీప్ కుమార్, సురేష్, అరుణాచలం, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్థంబాన్ని డీకొట్టిన కారు,
## ఇద్దరు సాఫ్ట్ వేర్ ఉద్యోగుల మృతి






**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 07):** విద్యుత్ స్థంబాన్ని కారు డీకొట్టిన సంఘటనలో ఇద్దరు సాఫ్ట్ వేర్ ఉద్యోగులు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన ఘట్ కేసర్ పోలీసు స్టేషన్ పరిధి ఎదులాబాద్ సమీపంలో శనివారం తెల్లవారుజామున జరిగింది. ఇన్ స్పెక్టర్ పరశురాం తెలిపిన వివరాలు ప్రకారం ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్ గ్రామ సమీపంలో విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొట్టింది. దింతో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు సాఫ్ట్ వేర్ ఉద్యోగులు భార్గవ్, వర్షిత్ లు అక్కడికక్కడే మృతి చెందగా ప్రవీణ్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. హయత్ నగర్ మండలం కుంట్లూరుకు చెందిన బత్తుల భార్గవ్ యాదవ్(23), సైనిక్ పురి కి చెందిన చేతి వర్షిత్(22), ఓల్డ్ అల్వాల్ కి చెందిన ప్రవీణ్, వైజాగ్ కు చెందిన దినేష్ మరో 4గురు యాక్సెంచర్ కంపెనీకి చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగులు. ఎదులాబాద్ సమీపంలోని విహారి ఫామ్ హౌస్ లో శుక్రవారం సాయంత్రం వీకెండ్ పార్టీ చేసుకున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత క్రెటా కారు(టీఎస్ 08 హెచ్ఇ 5796)లో స్థానికంగా రోడ్లు, చెరువు వద్ద తిరిగి ఇంటికి వెళ్లుతుండగా ఎదులాబాద్ సమీపంలోని మాదారం చౌరస్తా వద్ద వేగంగా విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. దింతో కారు వెనుక డోర్ ఊడిపోయింది. కారులో ఉన్న భార్గవ్ యాదవ్, వర్షిత్ లు కిందపడగా తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవింగ్ చేస్తున్న ప్రవీణ్ కు తీవ్ర గాయాలు కాగా దినేష్ కు ఎలాంటి ప్రమాదం జరుగలేదు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పోలీసులు ప్రవీణ్ ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఇద్దరి శవాలను పోస్ట్ మార్టం నిమిత్తం నగరం లోని గాంధీ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


పండగ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే


బక్రీద్ సందర్భంగా సోదరుల అలయ్‌బలయ్

## షాద్‌నగర్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 07): త్యాగానికి, భక్తికి సహనానికి ప్రతీక బక్రీద్ పండ గని, బక్రీద్ పర్వదినం సందర్భంగా నియోజకవర్గంలోని ముస్లిం, మైనారిటీ సోదరులందరికీ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలో బక్రీద్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో బాగంగా ఫరూఖ్‌నగర్‌లోని ఈద్గా వద్ద ముస్లిం, మైనారిటీలు మత పెద్దలతో కలసి ప్రత్యేక ప్రార్ధనలు చేసిన అనంతరం ఒకరికొకరు అలయ్‌బలయ్ తీసుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈద్గా వద్దకు చేరుకుని ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరించి ఈద్ ముబారక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భాగస్వా మ్యం, దానధర్మం, గౌర వం, ఇతరులకు సహాయం చెయ్యడం బక్రీద్ పండగ ప్రదాన ఉద్దేశ్యమన్నారు. సమాజంలో ఒకరి కొకరు సహాయ సహాకారాలు అందించుకుంటూ కలసి మెలసి జీవించడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి సందేశాన్ని అందించిన వారవుతామన్నారు. అందరూ ఐకమత్యంతో సన్మార్గంలో జీవనం సాగించాలని, కుల మత బేదాలు, తారతమ్యాలు లేకుండా కలసి పోవాలని ఆకాంక్షించారు. అల్లాహ్ దయవల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో విరాజిల్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, ఏసిపి లక్ష్మినారాయణ, సిఐ విజయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ సునీత, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, నాయకులు జమృద్‌ఖాన్, ఖదీర్, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి..

- కొడుకు సంజయ్ ఫిర్యాదుతో కేసు నమోదు
- కరణ్ కోట్ ఎస్ ఐ మిట్టల్ రెడ్డి వెల్లడి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జూన్ 7:- ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి చెరువులో పడి మృతి చెందిన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా చించో ల్లి తాలూకా, మిరి యాణం గ్రామానికి చెందిన (వాడే మాసప్ప తండ్రి మల్కప్ప 45 సంవత్సరాలు మృతుడు) 2010 సంవత్సరంలో గౌతాపూర్ గ్రామంలోని వివిధ పాలిష్ యూనిట్లో లేబర్ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు కాలుకు గాయం అవ్వడంతో గౌతపూర్‌లో ఉంటూ జీవనం కొనసాగిస్తుండేవాడు శుక్రవారం కోల్తాపూర్ చెరువు సమీపంలో సేవ తీర్చుకోవడానికి అని వెళ్ళిన మృతుడు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారు శనివారం ఇట్టి సమాచారం గేదలు మేపే పిల్లలు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని చెరువుల నుండి వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి తాండూర్‌కు తరలించడం జరిగిందని ఎస్ఐ విట్టల్ రెడ్డి తెలిపారు కుమారుడు సంజుకుమార్ హైదరాబాదులో ఉండడంతో నేడు పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పుజెప్పడం జరుగుతుందని కొడుకు ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలి

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- కామునిపల్లిలో శివాలయ ప్రారంభోత్సవం





**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 07):** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సూచించారు. శనివారం మండల పరిధిలోని కామునిపల్లి గ్రామంలో నూతన శివాలయంను శివలింగం, విగ్రహ ప్రతిష్టాపన అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సం కార్యక్రమానికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. భక్తిభావం పెంపొందించుకొని ప్రతి ఒక్కరు సత్ మార్గంలో నడుచుకుంటాడన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, మాజి ఎంపిటిసి చందన బాల్ రెడ్డి స్థానిక నాయకులు బాలకృష్ణ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు మోర వెంకటయ్య, నర్సింహ రెడ్డి, రాఘునాథ్ రెడ్డి, రవిందర్ రెడ్డి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్.. ఈద్గా ల్లో ప్రత్యేక ప్రార్థనలు



**కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 7):** త్యాగానికి ప్రతీక నిలిచే బక్రీద్ పండగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. శనివారం కొడంగల్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని ఈద్గా ల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కొడంగల్ లో ముస్లిం సోదరులు జామే మస్జీద్ నుంచి ర్యాలీగా ఈద్గాకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ గురునాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ ముఖ్ తదితరులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదినం



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ జూన్ 07:- తాండూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ జన్మదినం వేడుకలు తాండూరు నియోజకవర్గం లోని టిఆర్ఎస్ శ్రేణులు, నాయకులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు కేక్ కట్ చేసి రోహిత్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి,తాండూరు మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజప్ప గౌడ్ రామ్ లింగారెడ్డి శేఖర్ రెడ్డి, రాజు గౌడ్, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, హేమంత్ కుమార్, అశోక్, శివకుమార్, వివిధ గ్రామాల యువకులు పాల్గొన్నారు.



# త్యాగానికి ప్రతీక బక్రీద్

## మాజీ సర్పంచుల సంగం అధ్యక్షులు కె.రాజిరెడ్డి



దోమ, మేజర్న్యూస్ (జూన్ 07): త్యాగంతో కూడిన జీవితం ఎంత గొప్పదో తెలియ పరిచ్చేదే బక్రీద్ అని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె.రాజిరెడ్డి మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్యలు తెలిపారు. తమ అవసరాన్ని కొంత వరకు తగ్గించు కొని పేద సాదలతో ఆనందం పంచుకోవడం పరోపకారం మాన వీయా కోణాలు ఎన్నో బక్రీద్ పండగ సందర్బంగా కనబడుతాయి ఈ కార్యక్రమం లో కోదాడ కోర్ట్ జడ్జిఉమర్ స్థానికంగా జరిగిన బక్రీద్ పండగ లో ముస్లిం సోదరులతో పాటు బక్రీద్ పండగ అభినందన కార్యక్రమం లో పాల్గొన్నారు. బీఆర్ ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, బోయిని బుచ్చయ్య, గొల్ల వెంకటేష్,కో ఆప్షన్ సభ్యులు ఖాజా పాషా, వార్డ్ సభ్యులు మైను, ముస్లిం సోదరులు మత పెద్దలుతదితరులు పాల్గొన్నారు.

# తాండూర్‌లో ఘనంగా బక్రీద్

- పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ జూన్ 7:** త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదిన వేడుకలు తాండూరు మండల పరిధిలో ఘనంగా జరుగుతున్నాయి. ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహిస్తున్నారు.పండుగ సందర్భంగా తాండూర్ మండల పరిధిలోని పట్టణంలోని గ్రామాలు, పట్టణాల్లోని మసీదులు, ఈద్గాలకు తెల్లవారుజాము నుంచే క్యూకట్టారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటున్నారు. కొత్తబట్టలు ధరించి పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. తాండూరు మండల పరిధిలోని శనేశ్వర రోడ్ల వెలసిన ఈదుగా ఈద్గా మైదానంలో జరిగిన ప్రార్థనలకు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యారు. ముఖ్య ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు వీధితో పారుతూ కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు, ఈదుగా మత పెద్దలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి
- రేషన్ బియ్యం పంపిణీని పరిశీలించిన ఎమ్మెల్యే



దోమ, మేజర్న్యూస్ (జూన్ 07): దోమ మండల కేంద్రంలోని చౌకదార దుకాణంలో రేషన్ బియ్యం పంపిణీని స్థానిక నాయకులతో కలిసి పరిగి ఎమ్మెల్యే - డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... వర్షాకాలం నేపథ్యంలో మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని,పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తోంది తెలంగాణ రాష్ట్రమేనని అన్నారు.అర్హులైన ప్రతి రేషన్ కార్డ్ దారుడు సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.నాణ్యతతో కూడిన సన్నబియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, దోమ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రామ్ చంద్ర రెడ్డి, సొసైటీ డైరెక్టర్ జె. వెంకటయ్య,దోమ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బంగ్లా యాదయ్య గౌడ్, శేఖర్, మల్లేష్ యాదవ్, బాబర్,కాంగ్రెస్ పార్టీ నాయకులుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.